


# ఐదేళ్ల తర్వాత పల్లెలకు తొలిసారి అభివృద్ధి పరుగు

**అమరావతి - నవభూమిబ్యూరో**

పల్లె సీమల్లో రోడ్ల పండగ ప్రారంభం కానుంది. వచ్చే సోమవారం నుంచి (ఈ నెల 14వ తేదీ నుంచి) రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. రూ.4,500కోట్లతో 3000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు ఆరోజున శ్రీకారం చుడతారు. డిసెంబరు చివరికిఈ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. కూట మి సర్కారు వచ్చిన తర్వాత వస్తున్న మొదటి సంక్రాంతి రోజున రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో ఈ రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ భావిస్తున్న ట్టు తెలిసింది. నిజానికి, గత ఐదేళ్లుగా గ్రామ పంచాయతీలు అభివృద్ధికి నోచుకోకపోయాయి. నాడు విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను జగన్ సర్కారు లాగేసుకోవడం, పం చాయతీల ఖాతాల్లో నిధులు లేక బ్లీచింగ్ పౌడ ర్ చల్లే పరిస్థితీ లేకపోవడం, నీటి పనులు లేక మళ్లీ తాగునీటి కోసం దూరతీరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఎప్పుడో టీడీపీ సర్కారు వేసిన సిమెంట్‌రోడ్లు, ఎల్ఈడీ లైట్లు తప్ప గత ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోవడం లేదు. ఇలాంటి నేప?థ్యంలో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించడం, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ఉండటంతో గ్రామ పంచాయతీలకు మహర్దశ పట్టనుంది. చితికిపోయిన గ్రామాభివృద్ధి, అస్తవ్యస్థమైన పంచాయతీ వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు సమర్థవంతమైన యంత్రాంగాన్ని ప్రభుత్వం ఇప్పటికే రంగంలోకి దింపింది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం క్షుణ్ణంగా అధ్యయనం చేసింది. ప్రస్తుతం గ్రామాలకు ఏం చేస్తే తిరిగి పునరుజ్జీవం పొందుతాయనేది ఈ అధ్యయనంలో తెలుసుకుంది. కేంద్ర ప్రభు త్వం ఇచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.రెండు వేల కోట్లమేర ఇప్పటికే గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమచేశారు. వాటితోపాటు ప్రతి గ్రామంలో సిమెంట్‌రోడ్ల నిర్మాణాలను ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే జిల్లాల్లో డ్వామా పీడీలను ఆదేశించి, ఉపాధి పథకం ద్వారా సిమెంట్ రోడ్ల మంజూ రు ప్రక్రియ వేగవంతం చేశారు. అన్నీ జిల్లాల్లో కలెక్టర్లు ఇప్పటికే ఉపాధి సిమెంట్‌రోడ్లను మంజూరు చేశారు. ఈ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ ఈ నెల 14 నుంచి ప్రారంభించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ... పల్లెపండగ-వారోత్సవాలను ఏర్పాట్లు చేయనుంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, స్థానికసంస్థల ప్రతినిధులు పండగ వాతావరణంలో భూమి పూజలు చేసి పనులు ప్రారంభించాలని అధికారులకు దిశానిర్దేశం చేసింది.

**నేడు పవన్ వీడియో కాన్ఫరెన్స్..**

రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల పండగకు శ్రీకారం చుడుతున్న వేళ, సిబ్బందిని ఆ దిశగా సిద్ధం చేసేందుకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, డ్వామా పీడీలు, జడ్పీ సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఉపాధి ఏపీవోలు ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలం టూ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ ఆదేశాలు జారీచేశారు.

**రూ.290 కోట్లతో రోడ్ల మరమ్మతులు**

రాష్ట్రవ్యాప్తంగా ధ్వంసమైన 1,393 రోడ్లకు సంబంధిం చి 7,071 కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసేందుకు రూ.290 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. 'రాష్ట్ర రహదారు ల నిర్వహణ, పునరావాసం-సవాళ్లు, ఉత్తమ పద్ధతులు' అనే అంశంపై సోమవారం మంగళగిరిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి వర్క్‌షాపు జరిగింది. రోడ్లు, భవనాల శాఖ, ఎస్ఆర్ఎం, సెంట్రల్ రోడ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లు సంయుక్తంగా నిర్వహించాయి. మంత్రి జనార్ధన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా మాట్లాడుతూ.. రహదారుల గుంతల రహితంగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక త సాయంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ

## ప్రసాదాల్లో అపచారం జరిగితే

# ప్రాణాల మీదకు

**తిరుమల-నవభూమి:** శ్రీవారికి ఎంతో పవిత్రంగా నివేదించే ప్రసాదాల్లో అపచారం జరిగితే ప్రాణాల మీదకు తెచ్చుకున్నట్టే. నాడు రాజుల కాలంలో స్వామి ప్రసాదాలతో ఆటలాడితే భయానక శిక్షలు ఉండేవి. ఇవేవో గాలికబుర్లు కావు. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల శ్రీవారి ఆలయంలో శాసనాలు చెబుతున్న చరిత్ర ఇది. జాతీయ పురావస్తు శాఖ ఎంతో జాగ్రత్తగా భద్రపరిచిన శాసన గ్రంథాల్లో ఈ విషయాలు స్పష్టంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ప్రసాదాల్లో అపచారం జరిగితే నాటి మహారాజులు ఎంత కఠినమైన శిక్షలు విధించేవారో కళ్లకు కట్టినట్టు శాసనాల ద్వారా వివరించి పొందుపరిచారు. శ్రీవారి మూలవిరాట్టు కొలువైన గర్భాలయ ప్రాకారంపై ఉన్న శాసనాలను పురావస్తు శాఖ జాగ్రత్తగా పరిశీలించగా నాటి విషయాలు వెల్లడయ్యాయి. క్రీ.శ.8 నుంచి 18వ శతాబ్దం వరకు శ్రీవారికి సమర్పించే ప్రసాదాల గురించి శాసనాల రూపంలో గోడలపై చెక్కారు. పండుగలు, బ్రహ్మోత్సవాలలో ప్రసాదాలు ఎలా ఉండాలనే విషయమై శాసనాల్లో రాయించారు. పల్లవరాణి సమవాయి స్వామివారి ప్రసాదాల కోసం ఆహారాన్ని పండించాలని 4,176 కుళ్లీలు (బంగారు నాణేలు) చెల్లించి ఓ భూమిని కొనుగోలు చేశారు. శ్రీవేంకటం అనే దేవుడికి ఈ భూమిని దానంగా ఇస్తున్నట్టు తొలి శాసనం తిరుమలలో లభ్యమైంది. ఇక 1509-29 మధ్యకాలంలో తిరుమలదేవి, చిన్నాదేవితో కలిసి ఏడు సార్లు శ్రీకృష్ణదేవరాయలు శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. స్వామికి సమర్పించే నైవేద్యం, వాటి నిర్వహణ విషయంలో ఏదైనా తప్పు జరిగితే ఆలయ పోటును నిర్వహించే అధికారులకు కఠిన, భయానక శిక్షలు పడినట్లుగా శాసనాల ద్వారా తెలుస్తోంది. తిరుమల శ్రీవారికి ఎలాంటి ఆహార పదార్థాలను నైవేద్యంగా సమర్పించాలనుకున్నాడో ఓ భక్తుడు శిలపై రాయించుకున్నాడు. తమిళనాడులోని నాగపట్నం జిల్లా తిరువిలైయాత్తంలో ఉన్న కలిధిరమంగళంలో ఆహార పదార్థాల తయారీకి వెయ్యి పణాలతో ఓ వ్యవసాయ బావిని తవ్వించడం విశేషం.

## రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు అందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలి- ఎమ్మెల్యే శిరీష దేవి

**రంపచోడవరం నవభూమి న్యూస్ :-**వై. రామవరం మండలం యార్లగడ్డ గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు అందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఐటిడిపి చాంపియన్, ఎమ్మెల్సీ ఎన్నికల రంపచోడవరం ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. టిడిపి పార్టీ సభ్యత్వం నమోదు లో గతంలో కంటే ఎక్కువ నమోదు చేసేలా అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వై. రామవరం అధ్యక్షులు పల్లాల వెంకట రమణ రెడ్డి, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి జి. రంజిత్ కుమార్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పాటి. సంపత్, టీడీపీ సభ్యులు, పాల్గొన్నారు.



## మున్సిపాలటీ అధికారులతో మంత్రి

# గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష

**అద్దంకి, అక్టోబర్ 7 ( నవ భూమి )**అద్దంకి మున్సిపాలిటీ లో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పారిశుధ్యం, డ్రైనేజీ, మంచి నీటి సరఫరా, రహదారులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో పారిశుధ్య సమస్యలపై దృష్టి పెట్టాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులకు సూచించారు. పట్టణ వీధుల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా శుభ్రం చేయాలని తెలిపారు. పట్టణ ప్రజలకు సురక్షిత తాగునీటి సరఫరాపై అధికారులు దృష్టిసారించాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. పట్టణంలో రోడ్ల మరమ్మత్తుల, వీధిలైట్లను అమర్చడం లాంటి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలి ఆదేశించారు. గత ప్రభుత్వం ప్రజలు, వ్యాపారుల నుంచి చెత్త పన్నును వసూలు చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్తపన్నును రద్దు చేసిందని మంత్రి తెలిపారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను గతంలో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుని వస్తే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వాటి ఊసే లేకుండా చేసినట్లు పేర్కొన్నారు. అధికారులతో సమీక్ష అనంతరం అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా వచ్చిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వినతిపత్రాలు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యల సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కృషి చేయాలని పేర్కొన్నారు. అద్దంకి ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ ప్రజలు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గ్రామాల అభివృద్ధికి సహకరించండి: గ్రామ సర్పంచులు



**అమలాపురం అక్టోబర్7 ( నవభూమి ప్రతినిధి)** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందించాలంటూ సోమవారం అమలాపురం ఎంపీడీవో. యు బాబ్జీ రాజును పలువురు సర్పంచులు కోరారు. . ఇటీవల నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన బాబ్జి రాజును అమలాపురం మండల సర్పంచులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సర్పంచులందరూ ఆయన సన్మానించి అనంతరం గ్రామంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చార వాటి పరిష్కారానికి సహకరించాలని అభివృద్ధికి తోడ్పడాలని . కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు చెల్లిబోయిన వెంకటేశ్వరరావు. పెనుమాల సునీత ఏడుకొండలు. కారాటం ప్రసన్న ప్రవీణ్. గంగుమళ్ళ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజ్ఞాపన పట్ల స్పందించి అర్జీదారుల సంతృప్తి లక్ష్యంగా పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం అక్టోబర్7.( నవభూమి ప్రతినిధి.)** . మండపేట స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పాల్గొని ప్రజా విజ్ఞాపనల పట్ల స్పందించి అర్జీదారుల సంతృప్తి లక్ష్యంగా పరిష్కరించాలని కోరారు.

## పిఠాపురంలో దళిత బాలికపై అత్యాచారం

**పిఠాపురం-నవభూమి:** కాకినాడ జిల్లా పిఠాపురంలో ఓ దళిత బాలికను కిడ్నాప్ చేసిన ఆటో డ్రైవర్.. ఆపై అత్యాచారానికి పాల్పడిన ఘటన సోమవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. బాలిక మేనత్త పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. పిఠాపురానికి చెందిన 16ఏళ్ల బాలిక సోమవారం పట్టణంలోని స్టేట్‌బ్యాంకు వైపు వెళ్తుండగా ఆటో నడుపుకొంటూ వచ్చిన ఒక వ్యక్తి, మరో మహిళ కాగితం చూపించి అడ్రస్ అడిగారు. అడ్రస్ చెబుతుండగా బాలికపై మత్తు మందు స్ప్రే చేసి కిడ్నాప్ చేసి ఆటోలో ఎక్కించుకుని పట్టణ శివారు మాధవపురం రోడ్డులోని డంపింగ్‌యార్డు వద్దకు తీసుకువెళ్లారు. అక్కడ బాలికకు బలవంతంగా మద్యం తాపించి సదరు వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు.

## ఫిర్యాదులు పరిష్కారంలో జాప్యానికి,

# నిర్లక్ష్యానికి తావివ్వరాదు

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి

**అమలాపురం. అక్టోబర్7. .( నవ భూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు. సోమవారం నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కి నిశాంతి పాల్గొని ప్రజా ఫిర్యాదులు పరిష్కారంలో జాప్యానికి నిర్లక్ష్యానికి తావు ఇవ్వరాదని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సుమారు గా అర్జీదారుల అర్జీదారుల నుండి 155 అర్జీలను ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు ఐసిడి ఎస్ పిడి ఎం ఝాన్సీ రాణి, ఎస్ డి సి మధుసూదనరావులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కా రంలో ఏటువంటి జాప్యా లకు, నిర్లక్ష్యానికి తావు ఇవ్వరాదని స్పష్టం చేశా రు. ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక నిర్వహణ తీ రుపట్ల అర్జీదారులలో వి శ్వసనీయతను పెంపొం దించే దిశగా అధికార యంత్రాంగం అంకితభా వం జవాబుదారితనంతో పనిచేయా ల్సి ఉందన్నారు. అర్జీలను త్వరితగతిన గతిన పరిష్కరిం చాలని అర్జీలను ఆయా శాఖల అధికారులకు అక్కడికక్కడే అందించి వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తి కరమైన పరిష్కారాలు చూపాలని అధికారుల ను ఆదేశించారు. రెవి న్యూ, సామాజిక భద్రత ఫించను, బియ్యం కార్డులు మంజూరు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు ఆక్రమ ణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, వైద్య ఆరో గ్యం, ఆరోగ్య శ్రీ సేవలు, ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు వంటి సమ స్యల పై అర్జీలు అందా యన్నారు ప్రజాఫిర్యా దుల పరిష్కార వేదికలో అందిన అర్జీలను క్షుణ్ణం గా పరిశీలించి,గడువులో పు పరిష్కరించాలన్నారు పరిష్కరించిన అర్జీల



వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు ఏ స్థా యిలో ఫిర్యాదు లను ఆ స్థాయిలోనే పూర్తిగా విచారించి సంతృప్తి కరస్థాయిలో పరిష్కార మార్గాలు చూపాల్సి ఉందని ఆమె స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా క్షేత్ర స్థాయి అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంద న్నారు. అర్జీల పరిష్కారం లో జరుగుతున్న జాప్యం పై ఉన్నత స్థాయి అధికా రులు జిల్లాల వారీగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు అదే విధంగా ముఖ్య మంత్రి మంత్రుల కార్యాల యాలు నుంచి, వచ్చే అర్జీలు పరిష్కార విషయ%శీ%లో మరింత అప్రమత్తతతో వ్యవహ రించాలన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఓ వెంకటేశ్వర్లు. డిసిహెచ్ ఎస్ కార్తిక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా వైద్య శాఖ అధికారి ఎం దుర్గా రావు దొర, డీఎస్ఓ ఉద యభాస్కర్,ఆర్డబ్ల్యూఎస్, ఎస్ ఇ సిహెచ్ ఎన్వి కృ ష్ణారెడ్డి, డి ఐ పి ఆర్ ఓ, కె లక్ష్మీనారాయణ .వివిధ శాఖలకు చెందిన స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల స్మశానవాటికకు రోడ్డు నిర్మించాలి

### గ్రామస్తులు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

### బహుజన సమాజ్ పార్టీ మద్దతు

**ఉప్పలగుప్తం (నవ భూమి)** ఉప్పలగుప్తం మండలంలో విలసవల్లి గ్రామంలోమూడు దళిత పేటలు, బీమ్ నగరం, వడ్డువారిపేట బీరవారి పేట లో 400 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరి కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే స్మశానానికి తీసుకు వెళ్లడానికి తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం అయితే వారు పడుతున్నటువంటి బాధలు వర్ణనాతీతం అదే సందర్భంలో నిరంతరం జీవనాధారం గడుపుతున్న ప్రజలు ప్రధాన రోడ్డు మార్గం నుండి దళిత గ్రామాలకు వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేక ఇక్కట్లు పడుతున్నారు

దీనిపై అధికారులు తక్షణం స్పందించి స్మశానానికి వెళ్ళడానికి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అమలాపురం కలెక్టర్ వారి కార్యాలయం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పాలమూరు మోహన్ బాబు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా గాని దళితులకు కనీసం స్మశానానికి వెళ్లడానికి రోడ్డు మార్గం లేకపోవడం సిగ్గుచేటని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు అధికారులు దళితుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు తక్షణం విలసవిల్లి గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి గ్రీవెన్స్ లో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జేఏసీ నాయకులు కుంచే బాబులు, పండు అంబేద్కర్, సిపిఎం నాయకుడు కారెం వెంకటేశ్వరరావు వెన్నపు దొరబాబు, వస్క మల్లేశ్వర రావు భీమవరపు నరేష్ బీర వెంకట్రావు చికురుమల్లి సువర్ణ రాజు వజ్రపు లారెన్స్ మెట్టి శ్రీను చికురుమిల్లి అనంతలక్ష్మి కాశి అనసూయ వస్కా శాంతి కుమారి గంటి లీలా కుమారి, తదితరులు పాల్గొన్నారు.




## అంబారు పేట సత్యమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు, సతీమణి శిరీష

### అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దంపతులు

**నందిగామ:(జి.కొండూరు నవ భూమి ప్రతి నిధి. 07 అక్టోబర్):** మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆయన సతీమణి శిరీష నందిగామ మండలంలోని అంబారుపేటలో వేంచేసియున్న శ్రీ సత్యమ్మతల్లి అమ్మవారికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పట్టువస్త్రాలు సమర్పించి,దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఏడాది అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుండటంతో,ఈ ఏడాది కూడా శ్రీ సత్యమ్మతల్లి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయ సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు దంపతులను ఆహ్వానించారు. అమ్మవారిని దర్శించుకుని, వేదపండితుల శాస్త్రోక్త మంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే వసంత ఆకాంక్షించారు. కన్నులపండువగా జరిగిన ఈ పూజా కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.







# జీడి రైతులు సమస్యలపై
# దశలవారీగా ఆందోళన

■ జీడి పిక్కలకు ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించాలి: సిపిఎం

**మాడుగుల అక్టోబర్ నవ భూమి:**జీడీ పిక్కల కు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తు జిల్లా వ్యాప్తంగా దశల వారీగా అందోలన చేస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి.వెంకన్న పేర్కొన్నారు. సోమవారం దేవరాపల్లి లో జీడీ రైతులతో కలిసి నిర్సన చేపట్టారు. అనంతరం అయిన మాట్లాడడుతూ అనకాపల్లి జిల్లా లోని జీడీ పంట ప్రధాన పంటగా ఉందని అందులోని దేవరాపల్లి చీడికాడ మాడుగుల రావికమతం రోలుగుంట నర్సీపట్నం గోల్కొండ నాతవరం కోటవురట్ల మండలాలతో పాటు అత్యదిక మండలాల్లో గిరిజనులు, పేదలు, అత్యధిక మంది జీడీ పైనే అదారపడి జీవిస్తున్నారని తెలిపారు.ప్రతి సంవత్సరం పంట చేతికి వచ్చే సమయానికి తెగుళ్లు రావాడం పంటలపై పెట్టిన వేలాది రూపాయలు రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం నుండి మాత్రం ఎటువంటి పరిహారం అందడం
లేదన్నారు.కొద్దో గొప్పో పండిన పిక్కలకు గిట్టుబాటు ధర లేక దళారిలు చేతుల్లో రైతులు మోసపోతు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.2018-19 సీజన్లో 80 కేజీల బస్తాకు 12 వేల రూపాయిలుకు పైగా ధర పలికిందని, తర్వాత కాలంలో రూ.8,000/- అంత కంటే దిగువకు దిగ జారి పోయిందని తెలిపారు.ఇదే సమయంలో జీడి పప్పు ధర మాత్రం పెరుగుతూ వస్తుందని తెలిపారు.కావున 80 కేజీల జీడి పిక్కల బస్తాకు సగటున జీడి పప్పు దిగుబడి ధర అనుసరించి రూ.16 వేల రూపాయిలు మద్దతు ధర ప్రకటించి, ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాలు లు ద్వారా కొనుగోలు చేసి జీడి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేసారు. అందుకు శాఖాపరమైన చర్యలకు ఉన్నాతాధి కారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్ధానికంగా పండించిన పిక్కలను కొనుగోలు చేసిన తర్వాతే విదేశీ పిక్కల దిగుమతులకు ప్రభుత్వ అనుమతి ఇవ్వాలి అని కోరారు.జీడి తోటలలో అంతర కృషి పరికరాలు ఉచితంగా రైతులకు అందించాలని జీడిపరిశోధన కేంద్రాలు ప్రాంతాల వారీగా ఏర్పాటు చేసి, అభివృద్ధి చేసి నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలని , జీడి పంట విస్తరణకు మరియు జీడి తోటలు పునరుద్ధరణకు ప్రభుత్వం రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటించాలని డిమాండ్ చేసారు.ఉపాధి హామీ పథకం ద్వారా ఎకరం జీడి తోట అభివృద్ధికి మూడు సంవత్సరాలకు 94 వేల రూపాయిలు రైతులకు క్షేత్ర స్థాయిలో అందించాలని , జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలని , రైతు వారీ సాగు విస్తీర్ణం నమోదు చేసి,జీడి పంటకు వాతావరణ, బీమా అమలు చేయాలని జీడిపంట ప్రాంతంలో జీడి పిక్కలు, జీడి పండ్ల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని. జీడి రైతులకు జీడి పిక్కలు ఆర బెట్టుకోనుటకు టార్పాలిన్లు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి నుండి వచ్చే సీజన్ వరకు జిల్లా వ్యాప్తంగా దశలవారీగా రైతులతో కలిసి ఆందోళన చేస్తామని ప్రభుత్వ వెంటనే స్పందించి జీడీ రైతులను అన్ని విదాలుగా ఆదుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం లో కె.రాముడు బి.వెంకటరమణ కాదల దేముడు కె గణేష్ పి శ్రీరాం సోముల సత్తిబాబు తామార్ల బీమరాజు తో పాటు అదిక సంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు.



## ఇంటికి వెళ్లాలంటే..ఇలా నడవాల్సిందే ?



**గుడిపాడు, అక్టోబర్ 7 ( నవ భూమి )** గుడిపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు పారిశుధ్యం అధ్వానంగా మారింది. రహదారిలో నీరు నిలిచిపోయి బురదమయం అవటంతో ప్రజలు బురదలోనే నడవవలసిన పరిస్థితి ఏర్పడింది. గతంలో పంచాయతీ అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్న శాశ్వత పరిష్కారం దొరకలేదని పలువురు కాలనీవాసులు సోమవారం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి వద్ద వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

## ఎల్ఐసిలో నిబంధనలను సవరించాలి.. లియాపి నాయకులు



**అద్దంకి, అక్టోబర్ 7 ( నవ భూమి):** భీమా రంగంలో పాలసీదారులకు, ఏజెంట్లకు నష్టాన్ని చేకూరుస్తూ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని అద్దంకిలో ఎల్ఐసి కార్యాలయం నందు సోమవారం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మాధవ కృష్ణకు లియాఫీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లియాఫీ అద్దంకి బ్రాంచ్ అధ్యక్షులు వల్లం నాగేశ్వరరావు మాట్లాడుతూ భీమారంగంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయాల వలన సన్న, చిన్న కారు కుటుంబాలు బీమా సౌకర్యం కోల్పోవడంతో పాటు ఏజెంట్లు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఎల్ఐసి యాజమాన్యం వెంటనే స్పందించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లీఫీ సెంట్రల్ సెక్రటరీ నరసింహరావు, మురళీకృష్ణ, త్రిమూర్తులు, వీరస్వామి, శ్రీనివాస రావులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు సాయం చేసి మానవత్వం చాటుకున్న... సిఐ ఖాజావలి :

**కనిగిరి, అక్టోబర్ 7 ( నవభూమి)** కనిగిరి మాచవరం వద్ద కడప జిల్లా పొద్దుటూరు వాస్తవ్యులు కారు బోల్తా పడి తీవ్ర గాయాలతో ఉన్న సమాచారం అందుకున్న సిఐ ఖాజావలి పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. కారులో ఓ మహిళ చిన్న పాప ఉండటంతో బోల్తా పడిన కారును స్థానిక సహాయంతో సిఐ ఖాజావలి కారును ఎత్తి క్షతగాత్రులను కాపాడటం జరిగింది. ఈ క్రమంలో సీఐ ఖాజావలి కుడి చేతికి గాయం అయింది. సిఐ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. క్షతగాత్రులను కాపాడి తన చేతికి గాయమైన లెక్కచేయకుండా సురక్షితంగా వారిని కాపాడటంతో స్థానికులు సిఐ చెప్పిన మానవత్వానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేద్దాం

### సిబ్బందితో ఎంపిడివో సమావేశం

**కౌతాళం, అక్టోబర్07(నవభూమి న్యూస్):** ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేద్దామని ఎంపిడివో,ప్రోగ్రాం ఆఫీసర్ సుబ్బరాజు అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ఆదేశాల మేరకు కౌతాళం ఎంపీడీవో కార్యాలయం లో టెక్నికల్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ లతో సమావేశమయ్యారు. పల్లె పండుగ,పంచాయతీ వారోత్సవాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ , క్యాటిల్ షేడ్స్ , కమ్యూనిటి సోక్ పిట్స్ , ఫారం పాండ్స్ , హార్టికల్చర్ ,అవెన్యూ ప్లాంటేషన్ ,సీసీ రోడ్లు మరియు డ్రెయిన్స్ మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కార్యక్రమ అధికారి మాధవ శంకర్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మహమ్మద్ రఫీ హాజరైన టెక్నికల్ అసిస్టెంట్స్ , కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## కమ్మవారి ఐక్య సేవాసమితి ఆధ్వర్యంలో రిక్షా కార్మికులకు స్టీల్ ప్లేట్లు, కూరగాయలు, బియ్యం పంపిణీ

**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 7 నవభూమి :** హనుమాన్ జంక్షన్ ఎంఎన్ఆర్ కాంప్లెక్స్ శ్రీశాన్వి ఫైనాన్స్ వద్ద కమ్మవారి ఐక్య సేవాసమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రిక్షా, ముఠా కార్మికులకు, స్టీల్ ప్లేట్లు, బియ్యము కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ పకృత వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయం అందించడంలో కమ్మవారి ఐక్య సేవా సమితి ముందుంటుందని ఇటీవల వరద బాధితులకు భోజనం, నిత్యవసర, వస్తువులు, వంట సామాగ్రి పంపిణీ చేసినట్లు అట్లూరి రాజశేఖర్ తెలియజేశారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ సమితి ద్వారా పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సహకారంతో గత రెండు సంవత్సరాలుగా రిక్షా కార్మికులకు ప్రతి మంగళవారం భోజనం అందజేస్తున్నామని, భవిష్యత్తులో వారంలో ఒకరోజు నిరుపేదలకు నిత్యవసర వస్తువులు కూరగాయలు అందచేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సహాయ కార్యదర్శి పొట్లూరి శ్రీ సత్య ఫణీంద్ర కుమార్, చిగులూరి ఫణీంద్ర కుమార్, పరుచూరి ధీరజ్ మణికంఠ సాయి, సీనియర్ జర్నలిస్టులు చలమలశెట్టి శ్రీనివాసరావు, ధనియాల అప్పారావు, రామకృష్ణ, ప్రముఖ సామాజిక వేత్తలు పొతకమూరి చటర్జీ,పొతకమూరి మధు తదితరులు పాల్గొన్నారు.

